రైల్వే రిజర్వేషన్ కౌంటర్ తెరిపించాలని వినతి

వినతిపత్రం ఇస్తున్న కెఆర్ఆర్ఎస్

ప్రజాశక్తి - అమలాపురం

మూతపడిన రైల్వే రిజర్వేషన్ కౌంటర్ ను వెంటనే తిరిగి తెరిపించాలని కోనసీమ రైల్వే సాధన సమితి కేంద్ర సహాయ మంత్రి పిమ్మసాని చంద్రశేఖర్‌కు, ఎంపీ పార్లమెంట్ సభ్యులు హరీష్ మాదుర్ లకు విజ్ఞప్తి చేసినట్లు కన్వీనర్ డాక్టర్ఇ.ఆర్.సుబ్రహ్మణ్యం చెప్పారు. గురువారం రాజోలు పోస్ట్ ఆఫీస్ నూతన భవన ప్రారంభనికి విచ్చేసిన కేంద్ర మంత్రికి కెఆర్ఎస్ఎస్ ప్రతినిధులు ఎంఎల్‌సి కుడుపూడి సూర్యనారాయణ రావు, కల్వకొలను తాతాజీ, పోలిశెట్టి శివాజీ, ఉప్పుగంటి భాస్కరరావు, ఎరగ వెంకటేశ్వర రావు తదితరులు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. కెఆర్ఎస్ఎస్ విజ్ఞప్తికి కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.

పులస పడితే.. పండగే..

- ఒక చేప రూ.16 వేల నుంచి రూ.25 వేల మధ్య ధర
- పులసల రాక తగ్గిపోవడమే ప్రధాన కారణం

ప్రజాశక్తి - రాజోలు

పుస్తెలమ్మైనా పులస కొని తినాల్సిందే అన్నది ఉభయ గోదావరి జిల్లాలో నానుడి.. గోదావరికి వర్షాకాలం బురదనీరు తగిలిందంటే పులసల సీజన్ మొదలైనట్లే. ఇది జులై నుంచి అక్టోబర్ వరకు కొనసాగుతుంది. ఈ సమయంలో సముద్రం నుంచి గోదావరి నదిలోకి పులసలు ఎదురీదుతూ వచ్చి ఇక్కడ పిల్లలు పెట్టి వాటితో తిరిగి వెళ్తుండటం జరుగుతుంది. ఈక్రమంలో జాలర్ల వలకు చిక్కినవి పులసగా మారి భోజన ప్రియులకు పండగ చేస్తుంటాయి. ఇటీవల యానాంలో కిలోన్నర బరువున్న పులస మత్స్యకారుల వలకు చిక్కింది. ఇలా పడిందో లేదో అలా రూ.18 వేలు ధర చెల్లించి కొనేశారు. గోదావరిలో లభించే పులసకున్న గిరాకీకి ఇది నిదర్శనం. కనీసం కిలో బరువైనా లేనిదే పులస తయారవ్వదని అంతకు తక్కువ బరువుంటే ఇలసగా పరిగణించాలని మత్స్యశాఖ అధికారులు చెబుతుంటారు.

ఎదురీదడం ఈ చేప ప్రత్యేకత

గోదావరి నుంచి వరద నీరు వచ్చి అంతర్వేది వద్ద సముద్రంలో కలిసే సమయంలో పులసలు గుడ్లు పెట్టడం కోసం గోదావరిలోకి ఎదురీదుకుంటూ ప్రవేశిస్తాయి. నది ప్రవాహానికి అతివేగంగా ఎదురీదడం ఈ చేప ప్రత్యేకత. ఇదంతా జూన్ నుంచి ఆగస్టు మాసాల మధ్య జరుగుతుంది. గుడ్లు పెట్టిన తరువాత మళ్లీ అక్టోబరు నాటికి సముద్రంలో ప్రవేశిస్తాయి. ఇవి గోదావరి వరదనీటిలో సంతానోత్పత్తికి గుడ్లు పొదగడానికి వచ్చి వలలో పడతాయి. వలలో పడిన వెంటనే చనిపోవడం, రెండురోజులైనా పాడవకుండా ఉండడం కూడా పులసల విశిష్టత. గోదావరి తీపి నీటిలోకి వచ్చేసరికి ఈ చేప రంగు, రుచీ మారి పులసగా మారుతోంది. కేవలం ధవళేశ్వరం బ్యారేజ్ నుంచి సముద్రంలో కలిసే మధ్యలోనే ఇవి దొరుకుతాయి.

పులస చేపలు

అందుకే ఈ చేపలకు అంత రుచి

గోదావరిలోని తీపి నీరు, సముద్రంలోని ఉప్పునీరు కలవడం వల్ల ఈ చేపలకు ప్రత్యేక రుచి వస్తుంది. సముద్రంలో ఉండే ఇలస, గోదావరికి చేరేసరికి పులసగా మారే క్రమం ఈ నీటి మార్పు వల్లే జరుగుతుంది. చెనల చేప అంటే ఆడచేప, గొడ్డుచేప అంటే పోతు చేప. ఇలా పలురకాల పేర్లతో వీటిని విక్రయిస్తారు. సముద్రంలో ఉప్పుటేరు కలిసే చోట, ఉప్పుటేరులో కొల్లేరు సరస్సు కలిసేచోట లభించే చేపలకూ ఎంత ప్రత్యేకత ఉందో అంత గిరాకీ ఉంటుంది. వీటికి దాదాపు రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు అంటే డిమాండ్ ను బట్టి ఆ ధర ఉంటుంది. ప్రతి సీజన్లో యానాంలో పులస చేపల వ్యాపారం రూ.లక్షలల్లో జరుగుతుంటుంది. ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తుండడంతో అడపాదడపా లభించే పులస చేపలు ఆగస్టు నుంచి విరివిగా లభ్యమవుతాయి.

ప్రసిద్ధ ప్రాంతాలు..!

సముద్ర గర్భంలో నదులు కలిసే ముఖద్వారాల నుంచి పులసలు వస్తుంటాయి. ఇలా వచ్చినవి సముద్రం నుంచి ఎంత ఎక్కువ దూరంలో నదిలో చిక్కిందో అంత రుచిగా ఉంటుందని నిపుణులు చెబుతుంటారు. ఉభయ గోదావరి జిల్లాల్లోని చించినాడ బ్రిడ్జి, యానాం, యలమంచిలి మండలం దొడ్డిపట్ల, పెనుగొండ మండలం సిద్ధాంతం బ్రిడ్జి, ఇంకా ముందుకు వెళితే ధవళేశ్వరం, బొబ్బర్లంక ప్రాంతాల్లో లభించే పులసకు మంచి గిరాకీ ఉంది. చిగురిస్తున్న ఆశలు.. ప్రస్తుతం జులైలో పులసల రాక మొదలైందంటే ఈ ఏడాది మొత్తం లభ్యత ఆశాజనకంగా ఉండొచ్చని యలమంచిలికి చెందిన అగ్నికుల క్షత్రియుడు బర్రే ఏడుకొండలు అభిప్రాయపడ్డారు. పులస పడితే మార్కెట్లోకి రాకుండానే ముందస్తుగా అడిగిన వారికి క్షణాల మీద చేరిపోతుందని చెప్పారు. ఉమ్మడి జిల్లాలోని బడా వ్యాపారులు, రాజకీయ నాయకులు, గుత్తేదారులు, శ్రీమంతులు పులసల కోసం ఏటా ముందు వరుసలో ఉంటారు.

పడిపోయిన లభ్యత..

ఏటా ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలో 2010కి ముందు సరాసరిన 3 టన్నులు లభించేవి. ప్రస్తుతం ఆ లభ్యత రెండు మూడు క్వింటాళ్లకు పడిపోయిందని మత్స్యశాఖ గణాంకాలు చెబుతున్నాయి. కిలో పులస చేప రూ.18,000 ఇటీవల యానాం రేవులో ఈ నెల 11న జరిగిన వేలంలో కిలో పైగా బరువున్న పులస చేప విక్రయానికి వచ్చింది. స్థానిక మత్స్యకార మహిళ పొన్నమండ రత్నం రూ.15,000లకు దక్కించుకున్నారు. ఆమె మళ్లీ రూ.18వేలకు విక్రయానికి పెట్టారు. ఈ సీజన్‌లో యానాం మార్కెట్‌కు పులస రావడం ఇదే తొలిసారి. పైగా మంచి ధర పలకడంతో మత్స్యకారుల్లో సంతోషం కనిపించింది. మరోవైపు మరో పులసను రూ.10వేలకు విక్రయించినట్లు తెలుస్తోంది. దీన్ని బట్టి ఈ చేపకు ఉన్న డిమాండ్ ఏ పాటిదో అర్థం చేసుకోవచ్చు.

క్రీడలతో మానసిక ఒత్తిడి దూరం

అశోక్ బ్లెస్సన్ టెన్నిస్ కోర్టును ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎస్‌పి

ప్రజాశక్తి - అమలాపురం

క్రీడలతో పోలీసులు మానసిక ఒత్తిడిని అధిగమించాలని కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక పట్టణ మునందు అశోక్ బ్లెస్సన్ టెన్నిస్ కోర్టును ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన టెన్నిస్ క్రీడలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వ హణలో ఉన్న పోలీ సులు విధులు అనంతరం మానసిక ఆరోగ్యాన్ని పని ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడావసతులను సద్విని యోగంచేసుకొని ఆహ్లాద కరంగా జీవనాన్ని గడ పాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి బి.కృష్ణారావు, దేవి సీ ఫుడ్స్ సిఎండి బ్రహ్మానందం, అడ్మిన్ ఎస్‌పి ఎవిఎస్‌కెవి.ప్రసాద్, డిఎస్‌పి టిఎస్‌ఆర్‌కె.ప్రసాద్, ఎఆర్ డిఎస్‌పి సుబ్బరాజు మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల శ్రేయస్సు కోసం కృషి చేయాలి

ప్రజాశక్తి - అంబాజీపేట

రైతుల శ్రేయస్సు కోసం, సమగ్ర అభివద్ధి లక్ష్యంగా నూతన కమిటీ కృషిచేసి వ్యవసాయ రంగానికి శుభ సూచికమైన మార్పు తీసుకురావాలని పి.గన్నవరం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ సూచించారు. అంబాజీపేట మార్కెట్ యార్డ్ కమిటీ కార్యాలయంలో నూతనంగా నియమితులైన ఛైర్మన్ చిట్టూరి శ్రీనివాస్, వైస్ ఛైర్మన్ కొర్లపాటి వెంకటేశ్వరరావు, డైరెక్టర్ లు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ ముఖ్య అతిథిగా పాల్గొని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిటీకి హదయపూర్వక అభినందనలు తెలిపారు. మరో ముఖ్య అతిథి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కొత్త కమిటీ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పని చేసి సమర్థవంతమైన మార్కెట్ సదుపాయాలు రైతుల సంక్షేమం కోసం పారదర్శక నిర్వహణ అందించి ప్రజల ఆశీస్సులతో కమిటీ విజయవంతంగా ముందడుగు వేయాలన్నారు. ఛైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ అనుభవజ్ఞులైన రైతులు సూచనలు వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు సూచనలు సలహాలు తీసుకుని రైతుల సంక్షేమం కోసం సమైక్యంగా కృషి చేస్తామన్నారు. వైస్ ఛైర్మన్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంతో అవినీతికి తావు లేకుండా సమర్ధవంతమైన సేవలందిస్తామన్నారు. డైరెక్టర్లుగా అడబాల సూర్యవతి, అంబటి గంగాభవాని, కముజు నాగసత్య కోసూరు పోచమ్మ, మట్టపర్తి సోమేశ్వరరావు, మేడిశెట్టి మంగతాయారు, మార్తా వీర వెంకట సత్యనారాయణ, నేదునూరి కుమారి, సలాది ప్రసాద్, గంధం వెంకటేశ్వరరావు, వక్కపట్ల ఆదిలక్ష్మి , దుర్గా శ్రీనివాసరావు, కుడిపూడి సత్యవతి డైరెక్టర్లుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.

అంబాజీపేట మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారం చేసిన ఛైర్మన్ చిట్టూరి, కమిటీ సభ్యులు, పాల్గొన్న ఎంఎల్ఎ గిడ్డి

డెంగీ నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి - అంబాజీపేట

డెంగీ దోమలు గురించి, డెంగీ జ్వరాల బారిన పడకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలని సిహెచ్ఒ.అప్పారావు ప్రజలకు గురువారం అవగాహన కల్పించారు. డెంగీ మాసోత్సవాలు సందర్భంగా మాచవరం శివారు కొర్లపాటివారిపాలెంలో వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భగా అప్పారావు మాట్లాడుతూ ఆరు బయట స్టీలు గిన్నెలో వర్షం నీరు నిల్వ ఉండిన దానిలో డెంగ్యీ లార్వాను ఎలిమినేషన్ అంటే గచ్చుపై పారబోస్తే ఆక్సిజన్ సప్లయి ఉండకపోవడం లార్వా ప్యూహ దశలో చనిపోతుందన్నారు. సిహెచ్ఓ బి.అప్పారావు అవగాహన కల్పించారు. ఎర్రటి దద్దుర్లు, కళ్ళు కదల్చలేకపోవడం, అధిక ఉష్ణోగ్రత, హేమ రైడ్ లక్షణాలు కనిపిస్తే వెంటనే పిహెచ్‌సికి వచ్చి రక్తపరీక్షలు చేయించుకుని తగిన చికిత్స చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబార్డినేట్ అధికారి ఎన్‌వి.రామారావు, ఎంపిహెచ్ఎఎకె.ప్రసాద్, ఎఎన్ఎం సుమలత, ఆశా వర్కర్ లు పాల్గొన్నారు.

మాచవరం పరిధిలో డెంగీ లార్వాపై అవగాహన కల్పిస్తున్న సిహెచ్ఒ అప్పారావు

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

పరిసరాలు పరిశుభ్రతతో ఆరోగ్యంగా ఉంటామని కొత్తపేట డివిజనల్ డెవలప్మెంట్ అధికారి ఎస్‌టివి.రాజేశ్వరరావు అన్నారు. గురువారం ఆయన తాడిపూడి గ్రామంలో పారిశుధ్య పరిస్థితులపై ఎంపిడిఒ బికెఎస్-ఎస్.వెంకట్ రామన్ పంచాయతీ కార్యదర్శి వై.కృష్ణతో సమీక్షించారు. అనంతరం గ్రామంలో తడి చెత్త, పొడి చెత్తను ప్రతి ఇంటి నుంచి వేర్వేరుగా సేకరిస్తున్నారా లేదా, చెత్త రిక్షా ప్రతి రోజు గ్రామంలో తిరుగుతోందా లేదా అనే అంశాలపై ఆయన గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు



ఆలమూరు సొసైటీ త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకారం

ఆలమూరు పిఎసిఎస్ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - ఆలమూరు

మండల కేంద్రంలోని పిఎసిఎస్ అభివృద్ధికి కృషి చేస్తామని మూడవసారి ఈ సొసైటీ కి అధ్యక్ష పదవి చేపట్టిన వంటిపల్లి వీర వెంకట సతీష్ కుమార్ అన్నారు. స్థానిక సహకార సంఘం భవనంలో త్రీసభ్య కమిటీ ప్రమాణస్వీకారం గురువారం నిర్వహించారు అధ్యక్షులుగా అధ్యక్షులుగా వంటిపల్లి సతీష్, సభ్యులుగా రామానుజుల సూర్య ప్రకాష్, గుబ్బల నాగ వెంకట్రావు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ సతీష్ మాట్లాడుతూ రైతులకు ఆమోద యోగ్యమైన విధి విధానాలను సంఘం ద్వారా అమలు చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం ప్రవేశ పెట్టిన ప్రతి పథకాన్ని వారికి చేరేలా చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు, పురుగు మందులు, రుణాలను సకాలంలో అందించేందుకు చర్యలు తీసుకుంటా మన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వంటిపల్లి పాపారావు, మాజీ జడ్‌పిటిసి సభ్యులు రామానుజుల శేషగిరిరావు, టిడిపి మండల కార్యదర్శి సలాది నాగేశ్వరరావు, కూటమి నేతలు ఈదల రాంబాబు, చల్లా బాబి, డిపి రావు, సొసైటీ సిఇఒ సుబ్రహ్మణ్య చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



పోస్టల్ సేవలను వినియోగించుకోవాలి

కేంద్ర మంత్రి చంద్రశేఖర్

ప్రజాశక్తి - రాజోలు

ప్రజలకు పోస్టల్ శాఖ అందిస్తున్న విలువైన సేవలను సద్వినియోగం చేసుకోవాలని, బ్యాంకులకు దీటుగా పోస్టల్ సేవలు వినియోగదారులకు అందుబాటులోకి తెస్తున్నామని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గురువారం రాజోలులో రూ.2.27కోట్లతో నిర్మితమైన నూతన హెడ్ పోస్టాఫీస్‌ను అమలాపురం ఎంపీ హరీష్ మాదుర్ ,రాష్ట్ర మంత్రి డోలా వీరాంజనేయస్వామి, స్థానిక ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆర్థిక లావాదేవీలు ఇకపై పోస్టల్ సేవల ద్వారా ఇంటి నుండి జరుపుకునే విధంగా ఆధునిక మార్పులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. వ్యాపారులు తమ ఎగుమతులను దేశంలో ఎక్కడికైనా పంపేలా పోస్టల్ శాఖ విస్తతస్థాయి సేవలు అందిస్తోందన్నారు. ప్రయివేటు కొరియర్ ద్వారా వ్యాపారులకు తమ ఎగుమతులకు భద్రత ఉండదని, అదే తమ శాఖ ద్వారా వస్తువులకు బీమా సౌకర్యం కూడా ఉంటుందని చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ పి.శ్రీదేవి అన్నారు. కార్యక్రమంలో ఎంఎల్‌సిలు రాజశేఖరం, సూర్యనారాయణ, ఇజ్రాయిల్, అమలాపురం ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు, పెద్దపురం టిడిపి పరిశీలకులు బోళ్ల వెంకటరమణ, రాజోలు సర్పంచ్ రేవు జ్యోతి పలువురు పాల్గొన్నారు.



హెడ్ పోస్టాఫీస్‌ను ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి చంద్రశేఖర్

అభివృద్ధి, సంక్షేమమే కూటమి ధ్యేయం

ప్రజాశక్తి - రాజోలు

అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా వీరాంజనేయ స్వామి, అమలాపురం ఎంపీ గంటి హరీష్ అన్నారు. గురువారం రాజోలులో నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడాది సుపరిపాలనలో భాగంగా చేసిన సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి వివరిస్తున్నామని తెలిపారు. కార్యకర్తలు, నాయకులతో కలిసి ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను, అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఎల్‌సి పేరాబత్తుల రాజశేఖరం, ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు, పెద్దాపురం నియోజకవర్గం పరిశీలకులు, టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యనిర్వహక కార్యదర్శి బోళ్ళ వెంకటరమణ, బందెల పద్మ, మంగెన భూదేవి, భాస్కర్ పలువురు పాల్గొన్నారు.

సుపరిపాలనలో తొలి అడుగులో పాల్గొన్న మంత్రి, ఎంపీ తదితరులు

పట్టణంలో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ఎంపీ బోస్, సూర్యప్రకాష్ తదితరులు

ప్రజాశక్తి - రామచంద్రపురం

వైసిపి పట్టణ అధ్యక్షులు గాదంశెట్టి శ్రీధర్ అధ్యక్షతన గురువారం బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసిపి రామచంద్రాపురం పట్టణ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్,అంబేద్కర్ కోనసీమ జిల్లా యువజన విభాగ అధ్యక్షులు పిల్లి సూర్యప్రకాష్, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్ర బోస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రజలకు వాస్తవాలను తెలియజేసి, కూటమి ప్రభుత్వం మోసపూరిత హామీల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. కార్యక్రమం వార్డుల స్థాయిలో కూడా విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం నియోజకవర్గ పరిశీలకులు కుడుపూడి శ్రీనివాస్ రావు, మునిసిపాలిటీ ఛైర్మన్ గాదంశెట్టి శ్రీదేవి, జిల్లా అధికార ప్రతినిధి పెమ్మిరెడ్డి మురళి, కౌన్సిలర్స్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అప్రజాస్వామ్య విధానాలు ఎండగట్టాలి

మామిడికుదురు: కూటమి ప్రభుత్వ అప్రజాస్వామ్య విధానాలు ఎండగట్టడమే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగాలని రాజ్యసభ మాజీ సభ్యురాలు పిఠాపురం వైసిపి ఇన్‌ఛార్జి వంగా గీత పార్టీ శ్రేణులకు సూచించారు. ఆమె గురువారం కొమరాడ విచ్చేసిన సందర్భంగా మండపేట నియోజకవర్గ పరిశీలకులు కటకం సెట్టి ఆదిత్య, రాష్ట్ర అధికార ప్రతినిధి తెన్నేటి కిషోర్, జిల్లా అధికార ప్రతినిధి ఉచ్చుల విష్ణు, మద్దాల ప్రభాకర్, తోరం భాస్కర్ తదితరులు మర్యాదపూర్వకంగా గీతను కలిశారు పార్టీ అధినేత ఆదేశాలకనుగుణముగా ప్రజల పక్షన పోరాటం చేయాల్సిన అంశాలకు అనుగుణంగా కార్యాచరణ రూపొందించారన్నారు.

ఇసుక అక్రమ రవాణా జరగకుండా చర్యలు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

ఇసుక నిల్వల కేంద్రాల వద్ద ఎలాంటి ఇసుక అక్రమ రవాణా జరగకుండా చర్యలు చేపట్టాలని రామచంద్రపురం ఆర్‌డిఒ డి.అఖిల ఇసుక నిల్వ కేంద్రాల ఇన్‌ఛార్జిలను ఆదేశించారు. గురువారం మండలంలోని తాతపూడి, కపిలేశ్వరపురం, ఇసుక నిల్వల కేంద్రాలను, మూసివేసిన శ్రీరాంపురం ఇసుక ర్యాంపును తహశీల్దార్ జి.శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బందితో కలిసి ఆమె తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇసుక నిల్వలు, రికార్డులను, పరిశీలించారు. ఇసుకలోడు వాహనాలకు బిల్లు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. అనంతరం కోరుమిల్లి, కపిలేశ్వరపురం, గ్రామాల్లో నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల లేఔట్లను, టేకి సచివాలయంలో జరుగుతున్న భూ సర్వే పనులను ఆమె పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆర్‌డిఒ వెంట ఆర్ఐ శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి కె.శివ చక్రవర్తి, అంగర ఎఐఎస్ ఆర్.సత్యనారాయణ, విఆర్ఒలు తదితరులు ,పాల్గొన్నారు.

నిలిచిన ఎంపిపి ఎన్నిక

ప్రజాశక్తి - రాజోలు

రాజోలు మండల ప్రజాపరిషత్ అధ్యక్ష ఎన్నిక రెండవ రోజు కూడా కోరం లేకపోవడం తో నిలిచిపోయిందని. దీంతో తదుపరి ఆదేశాలు కొరకు జిల్లా పరిషత్ కు నివేదికను పంపామని ఎన్నికల అబ్జర్వర్ రాజకుమారి అన్నారు.రాజోలు మండల ప్రజాపరిషత్ ఖాళీ అయిన అధ్యక్ష పదవికి ఈనెల 16 ఎన్నిక జరపాలని ఉత్తర్వులు రాగా, 16న కోరంలేక 17కి వాయిదా వేశారు. 17న కూడా కోరంకు సరిపడా ఎంపిటిసి సభ్యులు హాజరుకాకపోవడం, 21 మంది ఎంపిటిసి సభ్యులకు గాను ఇద్దరు మాత్రమే హాజరుకావడంతో ఎన్నికను నిలిపివేశారు. తదుపరి ఆదేశాల కోసం జిల్లా పరిషత్‌కు నివేదికను పంపించారు. దీంతో రాష్ట్రంలో స్థానిక సంస్థలలోని ఖాళీలను పూరించేందుకు ఉపఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరుకు ప్రస్తుత రాజోలు ఎంపిపి ఉపాధ్యక్షులుగా ఉన్న ఇంటిపల్లి ఆనందరాజు, పొలమూరి శ్యాంబాబు లలో ఒకరిని ఆపద్ధర్మ (తాత్కాలిక) ఎంపిపిగా కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. వీరి ఇరువురిలో ఎవరికి అధ్యక్ష పదవి దక్కుతుందా అనే అంశం సర్వత్రా చర్చాంశనీయంగా మారింది. మొదటి ఎన్నికైన ఉపాధ్యక్షుడు జనసేన పార్టీకి చెందిన ఇంటిపల్లి ఆనందరాజుకు పట్టం కడతారా లేక టిడిపి ఎంపిపి స్థానం కాబట్టి టిడిపికి చెందిన ఉపాధ్యక్షుడు పొలమూరి శ్యాంబాబుకు పట్టం కడతారే అనే చర్చ జరుగుతోంది.

కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి శ్రేణులు

ప్రజలకు అండగా వైసిపి

ప్రజాశక్తి - పి. గన్నవరం

కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగట్టి ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు నియోజకవర్గ వైసిపి నాయకత్వం అండగా నిలవాలని కన్వీనర్ గన్నవరపు శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల శాఖ అధ్యక్షులు యన్నాబత్తుల ఆనంద్ అధ్యక్షతన గురువారం పోతవరం నియోజకవర్గ కార్యాలయంలో బాబు ష్యూరిటీ- మోసం గ్యారంటీ కార్యక్రమానికి దశ దిశ నిర్దేశం చేశారు. జడ్‌పి ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ మాట్లాడుతూ ఏడాది పాలన వైఫల్యాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలను కోరారు. మాజీ ఎంఎల్ఎ పాముల రాజేశ్వరి దేవి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీ నేతలపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేసే చర్యలు మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐఐటి విద్యార్థి వెంకటరాజుకు మొబైల్ బహూకరణ

ప్రజాశక్తి - ఆలమూరు

జెఇఇ ప్రవేశ పరీక్షలో ప్రతిభను కనబర్చి ముంబైలోని ఐఐటి కళాశాలలో సీటు సాధించిన తోట మోహన్‌నాగవీరవెంకటరాజుకు గ్రామానికి చెందిన వ్యాపారవేత్త, మదర్ థెరిసా సంఘం యూత్ అధ్యక్షులు సూరపురెడ్డి సతీష్ గురువారం మొబైల్‌ను అందించారు. సుమారు రూ.20 వేలు విలువైన ఆండ్రాయిడ్ ఫోన్‌ను వీరవెంకటరాజుకు అందజేశారు. వెంకరాజును ఆయన అభినందించారు. తమ కుమారుడికి మొబైల్ ను బహుకరించిన యూత్ అధ్యక్షులు సతీష్ కు వెంకటరాజు తల్లిదండ్రులైన గ్రామ సర్పంచ్ భవానీ, వెంకటేశ్వర్లు దంపతులు కృతజ్ఞతలు తెలియజేశారు.

మొబైల్ అందిస్తున్న మదర్ థెరిసా సంఘం అధ్యక్షులు సతీష్

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అంగర 33/11 కెవి సబ్‌స్టేషన్ పరిధిలో 11 కెవి కపిలేశ్వరపురం, అంగర, వల్లూరుకు సంబంధించి ఎజియల్ ఫీడర్ పై చెట్లు కొమ్మలు తొలగింపు, లైన్లు మరమ్మతు పనులు, కొత్త బ్రేకర్స్ ఏర్పాటు చేయడం పట్ల పనుల నిమిత్తం శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రత్నాలరావు ఒక ప్రకటనలో తెలిపారు.కపిలేశ్వరపురం, అంగర, పడమరఖండ్రిక, వెదురుమూడి, టేకి, మాచరమట్టలు, శ్రీరామపురం, వల్లూరు, గ్రామాల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తారని ఆయన అన్నారు.

వైసిపి మహిళా విభాగం మండల అధ్యక్షురాలు శ్రీదుర్గకు సత్కారం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

గొల్లవిల్లి సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ వైసిపి మహిళా విభాగం మండల అధ్యక్షురాలిగా నియమితులయ్యారు.ఈ సందర్భంగా గురువారం సర్పంచ్ శ్రీదుర్గ ను పలువురు వైసిపి నాయకులు కలిసి సత్కరించి అభినందనలు తెలిపారు. సర్పంచ్ శ్రీదుర్గకు దుశ్శాలువా కప్పి పూలమాలలతో సత్కరించారు. పదవి ద్వారా మహిళల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. సత్కరించిన వారిలో వైసిపి నాయకులు దేవరపల్లి వెంకటేశ్వరరావు, రాంబాబు, నాగబాబు, పండు సత్యనారాయణ మూర్తి, దోనిపాటి అంబేద్కర్ తదితరులు ఉన్నారు.

శ్రీ దుర్గను సత్కరిస్తున్న నాయకులు

వాడపాలెంలో గడ్డివామి దగ్ధం

ప్రజాశక్తి - కొత్తపేట

కొత్తపేట మండలం వాడపాలెం పెదపేట గ్రామంలో గురువారం గడ్డివామి దగ్ధమైంది. స్థానికులు అగ్నిమాపక కార్యాలయానికి సమాచారం ఇవ్వగా సంఘటనా స్థలానికి వచ్చిన అగ్నిమాపక శకటం ట్యాంక్ లో ఉన్న నీటితో మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. అనంతరం ట్యాంకులో నీరు అయిపోవడంతో మోటారుతో పక్కనున్న చెరువులో నుంచి నీటిని తోడేందుకు ప్రయత్నించగా అది పనిచేయక మొరాయించింది. దీంతో యువకులు బకెట్లతో పంటచేలలోని నీటిని చల్లి మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. అగ్నిమాపక శకటం మోటారు పనిచేయకపోవడంతో పలువురు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మంటలను ఆర్పుతున్న స్థానికులు

నేరాలు ఘోరాలు

చోరీ కేసులో ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి - సీతానగరం

ఒక చోరీ కేసులో పాత నిందుతులు ఇద్దరిని అరెస్టు చేసి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్‌పి వై.శ్రీకాంత్ తెలిపారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు. మండలంలోని రఘుదేవపురం గ్రామంలో ఈ నెల 6వ తేదీ నుంచి 12వ తేదీ మధ్య జరిగిన చోరీపై కేసు నమోదు చేసి విచారించినట్లు తెలిపారు. సాంకేతిక పద్ధతులను ఉపయోగించి పోలీసులు ముగ్గళ్ళ గ్రామంలో ఈ కేసులో నిందుతులను అరెస్టు చేసి వారి నుంచి ఉంగ రం, 750 గ్రాముల విలువైన వెండి వస్తువులు, రూ.1.50 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలపారు. దొంగతనానికి ఉపయోగించిన మోటార్ సైకిల్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు. రఘుదేవపురం గ్రామానికి చెందిన నీలంశెట్టి వెంకటవాసు, రాజానగరంకు చెంఇన గొడ్డు భానుశివశంకర్‌లుగా గుర్తించామని, వీరు జల్సాలకు అలవాటు పడి, సులువుగా డబ్బు సంపాదించేందుకు మోటార్ సైకిళ్లను దొంగిలించి, ఆపై వాటిని విక్రయించి జల్సాలు చేస్తున్నారని తెలిపారు. వీరిపై వివిధ పోలీస్ స్టేషన్లలో 14 కేసులు నమోదయ్యాయని ఆయన వివరించారు. నిందుతులను అరెస్టు చేయడంలో కృషి చేసిన హెచ్‌సి వాసంశెట్టి శ్రీను, కానిస్టేబుళ్లు కుమార్, రమేష్‌లను ఆయన అభినందించారు.

ట్రాక్టర్ దహనం ఘటనపై కేసు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

గుర్తు తెలియని అపరిచిత వ్యక్తులు బుధవారం అర్ధరాత్రి ట్రాక్టర్ ను దహనం చేశారు. దీనిపై బాధితుడు గురువారం చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. వివరాలు ఇవి.. కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామానికి చెందిన రైతు త్సవటపల్లి సత్యనారాయణకు ముమ్మిడివరం మండల పరిధిలో అయినాపురం పంచాయతీ శివారులోని వ్యవసాయ పొలంలో ఉన్న ట్రాక్టర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు దహనం చేశారు. అతను ఉదయం పొలం వెళ్ళి చూసేటప్పటికీ కాలిపోయి ట్రాక్టర్ ఉంది. దీనిపై అనుమానం వ్యక్తం చేస్తూ రైతు సత్యనారాయణ ఫిర్యాదుతో అమలాపురం డిఎస్‌పి ఆదేశాల మేరకు సిఐ మోహన్ కుమార్, ఎస్ ఐ జ్వాలా సాగర్ డాగ్ స్క్వాడ్ ను రప్పించారు.ట్రాక్టర్ దహనం చేసిన ప్రదేశాన్ని డాగ్ స్క్వాడ్ సిబ్బంది పరిశీలించి, తనిఖీ చేయగా డాగ్ స్క్వాడ్ ఆయా ప్రదేశాలలో తిరిగి కోళ్ల పారం దగ్గరికి వెళ్ళి ఆగిపోయిందని పోలీసులు తెలిపారు. నిందితులను గుర్తించి తర్వితగతిన పట్టుకొని కేసు చేధిస్తామని పోలీసులు తెలిపారు. సంఘటన ప్రదేశానికి సర్పంచ్ తదితరులు పరిశీలించారు.

ట్రాక్టర్ డ్రైవర్ మృతి

ప్రజాశక్తి - పెరవలి

మండలంలోని ఖండవల్లి పరిధిలో జాతీయ రహదారిపై గురువారం తెల్లవారుజామున జరిగిన ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆచంట మండలం వల్లూరు గ్రామానికి చెందిన నార్కిమెల్లి వెంకటేశ్వరరావు (42) గురువారం తెల్లవారుజామున పంగిడి నుంచి మెటల్ తీసుకెళ్లేందుకు వచ్చాడు. ఖండవల్లి సెంటర్‌లో వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు పోలీసులు ఏర్పాటు చేసిన ఐరన్ డ్రమ్ములను గమనించకుండా వేగంగా ట్రాక్టర్‌ను నడిపే క్రమంలో సడన్ బ్రేకులు వేశాడు. ట్రాక్టర్ డ్రమ్మును ఢీకొట్టడంతో ట్రాక్టర్ యూటర్న్ తిరిగిపోయింది. దీంతో డ్రైవర్ ట్రాక్టర్‌పై నుంచి కింద పడిపోయాడు. ట్రాక్టర్ ట్రక్కు టైరు అతనిపైకి ఎక్కేసింది. దీంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య వెంకటలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు.

పేకాడుతున్న నలుగురు అరెస్టు

ప్రజాశక్తి-పెద్దాపురం

దివిలి గ్రామ శివారులో పేకాట శిబిరంపై గురువారం ఎస్ఐ వి.మౌనిక ఆధ్వర్యంలో పోలీసులు నిర్వహించిన దాడుల్లో నలుగురిని అరెస్టు చేశారు. వారి వద్ద నుండి రూ.10,050 నగదు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఎస్ఐ మౌనిక మాట్లాడుతూ తమకు అందిన సమాచారం మేరకు ఈ దాడులు నిర్వహించామన్నారు. ఎక్కడైనా జూదాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిపితే వారికి తగిన పారితోషికం ఇస్తామని ఆమె ప్రకటించారు.

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి -రౌతులపూడి

రౌతులపూడి ప్రభుత్వాసుపత్రిలో మనస్తాపంతో ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం చోటు చేసుకుంది. రౌతులపూడికి చెందిన లోకవారపు చిన్న అప్పలనాయుడు (79) 20 ఏళ్లుగా ఆయాసం, కడుపునొప్పి, గుండె సంబంధిత వ్యాధులతో బాధ పడుతున్నాడు. రెండు రోజులుగా స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బుధవారం రాత్రి లుంగీ, రుమాలుతో ఆస్పత్రి ఆవరణలో ఉన్న మామిడి చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆసుపత్రి సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తుని ఏరియా ఆసుపత్రికి తరలించినట్టు ఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపారు.

మోటార్ సైకిల్ చోరీపై కేసు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ఇంటి ఆవరణలో పెట్టిన మోటార్ సైకిల్ ఒక వ్యక్తి దొంగలించుకు పోయిన సంఘటన సిసి కెమెరాలు రికార్డు అయింది. దీనిపై బాధితుడు పాయసం సత్య ప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు గురువారం తెలిపారు. వివరాలు ఇవి.. నగర పంచాయతీ పరిధిలోని క్రాప చింతలపూడి గ్రామానికి చెందిన బాధితుడు బుధవారం రాత్రి తన ఇంటి ఆవరణలోని మోటార్ సైకిల్ ను పార్కు చేశాడు. అయితే ఆమోటార్ సైకిల్‌ను అర్ధరాత్రి సమయంలో ఒక వ్యక్తి దొంగలించిన దృశ్యం సిసి కెమెరాలో రికార్డు అయ్యింది.దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సారా బట్టీలపై దాడులు

ప్రజాశక్తి - గోకవరం

ఇటికాయలపల్లి శివారులో నిర్వహిస్తున్న సారా బట్టీపై ఎస్ఐ పవన్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో 30 లీటర్ల సారాని స్వాధీనం చేసుకున్నారు. 400 లీటర్ల బెల్లపు ఊటని ధ్వంసం చేశారు. రంపఎర్రంపాలెం గ్రామ శివారులో సారా బట్టీపై దాడి చేసి 10 లీటర్ల సారాని స్వాధీనం చేసుకున్నారు. 600 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. నిర్వాహకులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ తెలిపారు.

పి-4లో భాగస్వాములు కావాలి : కలెక్టర్

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలో 64 వేల బంగారు కుటుంబాల పేదలను పైకి తీసుకుని వచ్చేలా ముందుకు రావాలనీ ధనవంతులు పి-4 భాగ స్వామ్యం కావాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ పిలుపునిచ్చారు. గురు వారం అమరావతి నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ 26 జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫ రెన్ నిర్వహించి పలుఅంశాలపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమా జంలో ఆర్థిక అసమా నతలు తొలగించి పేదరికం లేని సమాజాన్ని రూపొం దించాలన్నదే పి-4 కార్యక్ర మం ప్రధాన ఉద్దేశ్య మన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లాస్థాయి అధికారులు మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - యంత్రాంగం

నేడు శుక్రవారం జిల్లా పలుచోట్ల విద్యుత్ లైన్ల మరమ్మతులు, ట్రీకటింగ్ తదితర పనుల నిమిత్తం సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఆశాఖ అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆత్రేయపురం: మండంలోనిని పేరవరం 33/11 కెవి సబ్‌స్టేషన్ పరిధి లో గల 11 కెవి ఉచ్చిలి లైన్ పరిధిలోగల విద్యుత్ లైన్లకు ఎటువంటి అంతరాయం కలగకుండా చెట్టు కొమ్మలు, కొబ్బరి ఆకులు తొలగిస్తారని అ మలాపురం విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.రాంబాబు గురువారం ప్రకటనలో తెలియజేశారు. ఈ కారణంగా బొబ్బరలంక, ఉచ్చిలి,తాడిపూడి, వెలిచేరు గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరపర నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు. **కొత్తపేట**: మండల పరిధిలోని కొత్తపేట ఎస్ఎస్‌సి 33/11 కెవి సబ్‌స్టేషన్ పరిధి లో కెవి, పలివెల ఫీడర్ లైన్ ట్రీ కటింగ్ చేపడుతున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె రాంబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా కొత్తపాలెం, కండ్రిగ, పులుసుగంటివాటిపేట, నక్కవారిపేట, అవిడి ప్రధాన రహదారి, అవిడి గ్రామం, అవిడి పుల్లేవారిపేట, అవిడి డ్యాం సెంటర్, వానపల్లి, బిళ్ళకుర్రు పరిధి,సెంటర్-1 శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు.

ఆదర్శనీయుడు రమణయ్య

ప్రజాశక్తి - ముమ్మిడివరం

పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ప్రెయివేటు వసతి గృహాల స్థానే,ప్రభుత్వ వసతి గహాల ఏర్పాటుకు కషి చేసిన ఆదర్శనీయుడు, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(ఆర్.పి.ఐ)మాజీ శాసన సభ్యుడు బి వి రమణయ్య అని పలువురు కొనియాడారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బుద్ధ పార్కు ఆవరణలో ఆర్ పిఐ నాయకుడు చీకురుమిల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం రమణయ్య 92వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ఎన్ ఎం ఋషి, చికురుమిల్లి చిరంజీవి, బళ్ళ సత్యనారాయణ, మోకా బాలయోగి, జనిపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం**: అంబేద్కర్ ఆలోచన విధానంతో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్ పి ఐ) ఎంఎల్ఎ గా గెలిచి దళితుల కోసం ఎనలేని సేవలు అందించిన మాజీ ఎంఎల్ఎ బివి రమణయ్య సేవలు చిరస్మరణీయమని పలువురు కొనియాడారు. రమణయ్య జయంతి నిర్వహించారు. సర్పంచ్ నల్లా బాబండి, ఉప సర్పంచ్ చిన్నారి శ్రీనివాస్, వైసిపి నాయకులు ముత్తాబత్తుల వజ్రం,కొల్లు మోసేను తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందించాలి

ప్రజాశక్తి - అమలాపురం

సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డోల బాల వీరాంజనేయ స్వామినిపి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు కోరారు. మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి అమలాపురం విచ్చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఎంఎల్ఎ అయితా బత్తుల ఆనందరావు సమక్షంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు మంత్రి బాల వీరాంజనేయ స్వామి వారిని కలిశారు. ఈ సందర్భంగా సంక్షేమ శాఖలో కొంతమంది అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు సన్న బియ్యం అందించాలని, శిథిలమైన భవనాల స్థానంలో నూతన భవనాలు నిర్మించాలని, సంక్షేమ శాఖలో ఖాళీ ఉన్న వార్డెన్, ఇతర పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ హాస్టల్ విద్యార్థుల సంక్షేమానికి కృషి చేస్తున్నామని తెలిపారు.

పాఠశాలకు ఎలక్ట్రానిక్ బెల్ బహూకరణ

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

గొల్లవిల్లి జడ్‌పి ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ప్రయోజనార్థం గురువారం పాఠశాలకు ఎలక్ట్రానిక్ బెల్‌ను అందజేశారు. ఎస్ఎంసి కమిటీ సభ్యులు వాడపర్రుకు చెందిన నందుల పుల్లయ్య నాయుడు తన తండ్రి సూర్యనారాయణ జ్ఞాపకార్థం ఎలక్ట్రానిక్ బెల్ ను హెచ్‌ఎం, గోకరకొండ కనకదుర్గ కు అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసి ఛైర్మన్ వాలా సత్యనారాయణ, సొసైటీ ఛైర్మన్ మంచెం బాలకృష్ణ, సలాది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ ఛైర్మన్ల ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి- ఐ.పోలవరం

బాధ్యతలు స్వీకరిస్తున్న సత్యనారాయణరాజు

ఎదుర్లంక, కొమర గిరి,తిళ్లకుప్ప గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద త్రిసభ్య కమిటీ ఛైర్మన్లు గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. సొసైటీ పిఐసి ప్రత్యేక అధికారి టి.ఫణిపేర్రాజు ఆధ్వర్యంలో మాజీ ఎంఎల్ఎ చెల్లి వివేకానంద అధ్యక్షత వహించారు. స్థానిక నాయకులు జడ్‌పిటిసి ముదునూరి సతీష్ రాజు, సాగి వాసురాజు, ముదునూరి కృష్ణార్జునరాజు, కలిదిండి సూరిబాబు, కృష్ణంరాజు, గుత్తుల సాయి, నాగిడి నాగేశ్వరరావు, ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు సమక్షంలో ఎదుర్లంక నుంచి ముదునూరి సత్యనారాయణ రాజు, కొమరగిరి నుంచి పెన్మెత్స వెంకట రాజు, తిళ్లకుప్ప నుండి కడియం వెంకటేశ్వరావు ప్రమాణ స్వీకారం చేశారు. డైరెక్టర్లుగా గంజా వెంకట రమణ, పేరాబత్తుల వెంకట్రావు, వాసంశెట్టి సోమేశ్వరరావు, కోలా రామారావు, శీలం సత్యనారాయణ, లంక రాంమూర్తిని ఎంపిక చేశారు. కార్యక్రమంలో రాయపురెడ్డి నీలకంఠేశ్వర రావు, సాగిరాజు సూరిబాబురాజు, మద్దింశెట్టి పురు షోత్తం, రెడ్డి లక్ష్మీ మాధురి, ఉంద్రు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

వెలగతోడులో...

మండపేట: మండలంలోని వెలగతోడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నూతన త్రిసభ్య కమిటీ ప్రమాణస్వీకారం సొసైటీ ఆవరణలో గురువారం జరిగింది. ఛైర్మన్ గా వల్లూరి వీర వెంకట సత్యనారాయణ (అబ్బు), డైరెక్టర్లు గా సరాకుల అబ్బులు, బోనగిరి సూర్యారావు పదవీ బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో సొసైటీ సీఈఓ వంక కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ లు గజ్జరపు చిన్న, పిల్లా తాతాలు, మట్టా వీర వెంకట్రావు, నీటి సంఘం అధ్యక్షులు బొబ్బిలి నాగేశ్వరరావు, రైతు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉండూరు పిఎసిఎస్ పాలకవర్గ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలం లోని ఉండూరు పి.ఎ.సి.ఎస్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం జరిగింది. పిఎసిఎస్ ఛైర్పర్సన్‌గా గ్రామానికి చెందిన మేడిశెట్టి రాధాకృష్ణమూర్తి, సభ్యులుగా హసన్ బాద గ్రామానికి చెందిన చోడిశెట్టి వీరభద్రరావు భీమక్రోసుపాలెం గ్రామానికి చెందిన రాయుడు లోవప్రసాద్ లు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఉండూరు గ్రామ సర్పంచ్ చిగురుపాటి రామలక్ష్మ నీటి సంఘం ప్రెసిడెంట్ సాయిరాం, టిడిపి నాయకులు చింతపల్లి వీరభద్రరావు, టిడిపి బిసి సెల్ నాయకులు పెంకే సాంబశివరావు, హసన్ బాద ఎంపిటిసి సభ్యురాలు వై.దేవి, నీటి పంపిణీ కమిటీ ప్రెసిడెంట్ పేపకాయల బాబ్జి, డైరెక్టర్ బొల్లం సత్తిరాజు,హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు తదితరులు పాలకవర్గాన్ని అభినందించారు.

కొత్తపేట పిఎసిఎస్ అధ్యక్షునిగా కంఠంశెట్టి

సత్కరిస్తున్న ఎంఎల్ఎ బండారు

కొత్తపేట: ప్రాథమిక వ్యవసాయ సంఘం సొసైటీ అధ్యక్షులు గా కంఠం శెట్టిశ్ర కంఠం శెట్టి సత్యప్రసాద్ (చంటి) ప్రమాణ స్వీకారం సందర్భంగా స్థానిక శాసనసభ్యులు బండారు సత్యానంద రావు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి శ్రీనివాసరావు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమానికి విచ్చేసిన స్థానిక సర్పంచ్ బూసి జయలక్ష్మి, భాస్కరరావు, వైస్ ప్రెసిడెంట్ విళ్ళ మారుతి ప్రసాద్, పల్లికొండ సుధీర్, బీర ఇసాక్, తమ్మన సాయిప్రసాద్, చిక్కం హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి బలోపేతానికి కృషి చేయాలి

ప్రజాశక్తి - మండపేట

వైసిపి బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని మండపేట నియోజకవర్గ వైసిపి పరిశీలకులు కటకంశెట్టి విజయ ధర్మ ఆదిత్య కుమార్ అన్నారు. ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు నాయకత్వంలో వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పేర్కొన్నారు. గురువారం మండపేట విజయలక్ష్మి నగర్ వైసిపి కార్యాలయంలో ఎంఎల్‌సి మండపేట నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తోట త్రిమూర్తులు ని నియోజకవర్గ వైసిపి పరిశీలకులు కటకంశెట్టి విజయ ధర్మ ఆదిత్య కుమార్ కలిశారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తెన్నేటి కిషోర్, సర్పంచ్ సలాది సతీష్, మాజీ ఏ యం సి ఛైర్మన్ సిరిపురపు శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కటకంశెట్టి విజయ ధర్మ ఆదిత్య, నియోజకవర్గ పార్టీ పటిష్టత కోసం తన పూర్తి స్థాయి సహకారం అందిస్తానన్నారు. పార్టీ బలోపేతానికి ా కృషి చేస్తానని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులుకు హామీ ఇచ్చారు.

15వ ఆర్థిక సంఘం నిధులు జమ చేయాలి

ప్రజాశక్తి - మామిడికుదురు

గ్రామపంచాయతీలకు రావలసిన 15వ ఆర్థిక సంఘం నిధులు జమ చేయాలని సర్పంచ్ ల సమాఖ్య సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. పాశర్లపూడి పంచాయతీలో సమాఖ్య అధ్యక్షురాలు జాలెం రమణ కుమారి అధ్యక్షతన గురువారం సమావేశం జరిగింది. 2025 ఆర్థిక సంఘం నిధులు నేటి వరకు జమ చేయకపోవడంతో పారిశుధ్య పనులు నిర్వహించడం కష్టంగా ఉందన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఉదయం 6 గంటలకు అందుబాటులో ఉండటం శుభ పరిణామమని అన్నారు. సాయంకాలం వరకు అందరూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో సర్పంచ్‌లు అల్లు విజయలక్ష్మి, చెల్లుబోయిన శివరామ సుబ్రహ్మణ్యం, కొనుకు ప్రేమ జ్యోతి, మద్దాల బాబురావు, తెల్లగా రెడ్డి సూర్యప్రకాశరావు, గుబ్బల దుర్గ తదితరులు పాల్గొన్నారు.

24వ తేదీకి వాహనాల వేలం వాయిదా

ప్రజాశక్తి - ఆలమూరు

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆలమూరు స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో సీజైన వాహనాలకు ఈనెల 18న జరగాల్సిన వేలం ఈనెల 24 కి వాయిదా పడినట్టు ఎక్సైజ్ సిఐ ఐడి నాగేశ్వరరావు గురువారం తెలిపారు. ఉన్నత అధికారుల ఆదేశాలతో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జిల్లా ఎక్సైజ్ అధికారి ఆధ్వర్యంలో ఈ వేలం పాటలు స్థానిక ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో నిర్వహిస్తారని ఆయన తెలిపారు. అలాగే వేలం వేయుటకు గాని, రద్దు చేయుటకుగాని జిల్లా ఎక్సైజ్ అధికారి నిర్ణయిస్తారన్నారు. వేలంలో పాల్గొనేవారు ప్రభుత్వం జారీ చేసిన తమ గుర్తింపు కార్డు నకలు అందజేస్తూ రూ.2000 ధరావత్తు చెల్లించాలన్నారు. వేలంలో వాహనాన్ని దక్కించుకున్న వారు ఆ ధరతో పాటు 18 శాతం జిఎస్‌టి కట్టాల్సి ఉంటుందన్నారు. అనుమానాల నివత్తి కోసం స్థానిక ఎక్సైజ్ స్టేషన్లో సంప్రదించాలన్నారు. ఆయన వెంట ఎక్సైజ్ ఎస్ఐ రాంబాబు ఉన్నారు.

రహదారి సూచికల ప్రకారం నడుచుకోవాలి

ప్రజాశక్తి - ఆలమూరు

వాహన దారులు రహదారులపై ప్రయాణించే టప్పుడు నిబంధనలతో కూడిన సూచికల ప్రకారం నడుచుకోవాలని ఎస్ఐ జి.నరేష్ పేర్కొన్నారు. మండలంలోని వివిధ రహదారుల కూడళ్ళ వద్ద ప్రమాదాల నివారణ కోసం పోలీస్ చిత్రపటంతో కూడిన కటౌట్ సూచికలను ఆయన పర్యవేక్షణలో గురువారం ఏర్పాటు చేశారు. ఎస్ఐ మాట్లాడుతూ జాతీయ రహదారిపై పోలీసులు ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారన్నారు. వేగం కంటే ప్రాణం ఎంతో విలువైనదని రహదారిపై ప్రతి వాహనదారుడు నిబంధనల ప్రకారం ప్రయాణించాలన్నారు. అలాగే గ్రామ ముఖ్య కూడల్లో అధికారులు నిర్ణయించిన వేగంతోనే ప్రయాణించాలన్నారు. జాతీయ రహదారిపై డివైడర్ల వద్ద 'యూ"టర్న్ తీసుకునేటప్పుడు ఇరువైపులా రోడ్లపై వచ్చే వాహనాల రాకపోకలను గమనిస్తూ అణువైన సమయంలో ప్రయాణించాలన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి - అమలాపురం

త్రిరత్న బుద్ధ విహార్ నందు రచయిత భీమకవి చోడగిరి చంద్రరావు పుస్తకావిష్కరణ ఈ సందర్భంగా గురువారం ఛైర్మన్ నాగాబత్తుల ప్రసాదరావు అధ్యక్షతన కరపత్రం ఆవిష్కరణ జరిగింది. జనరల్ సెక్రటరీ డి.బి.లోక్ పాల్గొని కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ నెల 20న పుస్తక ఆవిష్కరణ సభ జరుగుతుందని ఆయన తెలిపారు. పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. అంబేద్కరీయులు, బుద్ధిస్టులు, కవులు రచయితలు హాజరుకావాలన్నారు.

రైతు సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మాట్లాడుతున్న డిస్ట్రిబ్యూటరీ కమిటీ జిల్లా వైస్ ఛైర్మన్

రైతుల పంట పొలాలకు ముంపు సమస్య లేకుండా శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని గోదావరి మధ్య డెల్టా కోనసీమ జిల్లా డిస్ట్రిబ్యూటరీ కమిటీ వైస్ ఛైర్మన్ కరటూరి నరసింహరావు అన్నారు. ఆయన గురువారం లొల్ల గ్రామం కొత్త వంతెన నిర్మించిన సైఫాన్ ఆయన ప్రారంభించారు. అనంతరం రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ లొల్ల వద్ద వంతెన వద్ద నిర్మించిన సైఫాన్ లోంచి వచ్చే ముంపు నీరు వల్ల పంట పొలాలు ముంపు గురై నష్టాల బారిన పడతామని రైతులు పేర్కొన్నారు. పంట పొలాలకు ముంపు సమస్య లేకుండా నీటిని మళ్లించాలని రైతుల పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట పొలాలకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా సైఫన్ ద్వారా వచ్చే నీటిని ర్యాలి వద్ద ఉన్న మేజర్ డ్రెయినేజీలోకి మళ్లిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మెర్లపాలెం నీటి సంఘం అధ్యక్షులు కల్లూరు పుత్ర సాయిరాం, ముక్కవల్లి శ్రీరామచంద్రమూర్తి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

రామచంద్రయాదవ్‌కు స్వామి చిత్రపటం అందజేత

నిత్యాన్నదానానికి దాతల విరాళాలు

ప్రజాశక్తి - మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి వారిని భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ గురువారం స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో నిర్వహించే శాశ్వత నిత్యాన్నదాన ట్రక్షకు రామచంద్రయాదర్ రూ. 2,11,999లు విరాళం, ప్రకాశం జిల్లా పాకల వాసులు బత్తుల సాయి సందీప్ కుమారి దంపతులు, చిరంజీవి జావలి కుటుంబ సభ్యులు శాశ్వత నిత్యాన్న దాన ట్రస్ట్ కు 10వేలు విరాళం అందజేశారని ఆలయ సహాయ కమిషనర్ సత్యనారాయణ తెలిపారు. రామచంద్రయాదవ్‌కు ఆలయ అర్చక స్వాములు స్వామివారి చిత్రపటం అందజేశారు.

పథకాల అమలుకు బాబు కుంటి సాకులు

రావులపాలెం: ప్రభుత్వ పథకాల అమలుకు నిధుల లోటు అంటూ సిఎం చంద్రబాబు కుంటి సాకులు చెబుతున్నారని భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ విమర్శించారు. గురువారం కాస్మోపాలిటన్ రిక్రియేషన్ క్లబ్ లో బిసి నాయకుడు మట్టా వీరబాబు గౌడ్ అధ్యక్షతన జరిగిన బీసీ ఆత్మీయ సమావేశానికి రామచంద్ర యాదవ్ హాజరయ్యారు. **మామిడికుదురు:** దోపిడీ పార్టీలు, దోపిడీ ప్రభుత్వాలు అంతం కావాలని, ప్రజా రాజకీయం దిశగా ముందుకు వెళుతున్నామని బోడే రామచంద్ర యాదవ్ అన్నారు అప్పనపల్లిలో జరిగిన బహిరంగ సమావేశంలో ఆయన మాట్లాడారు

మహారాజశ్రీ కాకినాడ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No. 3/2024
I.A. No. 4/2024
O.S. No. 78/2023
Between:
Reddy Ratnam and Another
-పిటీషనర్లు/వాదులు
AND
Anasuri Srinivasa Rao and Others
-రెస్పాండెంట్లు/ ప్రతివాదులు
To:
Gunnam Ranga Rao, S/o. Viswanatham, D.No. 70-2-143/2A, Flat No. 304, Iswaryambica Apartments, Opp: Ashram Public School Road, Ramanayyapeta, Kakinada.
-3వ రెస్పాండెంటు/ 3వ ప్రతివాది
పై నెంబరు దావాలోను, 3వ ప్రతివాది మరియు I.A. No. 3/2024, I.A. No. 4/2024 పిటీషన్లులోను 3వ రెస్పాండెంటు అయిన మీకు దావా సమన్సు/నోటీసులు పంపిననూ తీసుకొకన కాలయాపన చేయుచున్నందున మీ యొక్క హాజరు నిమిత్తం ది. **28-7-2025**నకు వాయిదా వేసియున్నారు. మీరు ఆరోజు **ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయంగా గాని, వకీలు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలున్న తెలుపుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
భద్రిరాజు సుబ్బారావు
వాది తరపు అడ్వకేటు
కాకినాడ కాకినాడ
ది.14-7-25 సెల్: 9390209021

మహారాజశ్రీ నిడదవోలు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No.206/2024 & O.S.No:157/2024
మరియు **O.S.No:157/2024**
Between : శ్రీ చెక్కా B.K.S.V. రవికుమార్ తండ్రి : సర్వేశ్వరావు, హిందువు, Age 45 సం॥లు వ్యాపారం, కృష్ణాబుక్‌స్టాల్, నిడదవోలు ...పిటీషనరు (వాది)
And
శ్రీ ఆనందం సూరిబాబు, తండ్రి : మార్కండేయులు, హిందువు, వ్యాపారం, Age 48 సం॥లు, డి.నెం. 2-24-10, శాంతినగర్, నిడదవోలు ... రెస్పాండెంటు (ప్రతివాది)
ఈ నెంబరు దావాలోని ప్రతివాది అయిన శ్రీ ఆనందం సూరిబాబు మరియు IA 206/2024 లోని రెస్పాండెంటు అయియున్నారు. సదరు దావా గ్రంధంలోని ప్రతివాది IA లోని రెస్పాండెంటు శ్రీ కోర్టు వారు పంపిన నోటీసు దావా సమన్లు తీసుకొనక తప్పించుకొనుటవలన సదరు రెస్పాండెంటు / ప్రతివాది పై కోర్టు వారి ఎదుట ది.23-7-2025 పైకోర్టు వారి ఎదుట స్వయంగా గాని, వకీలు ద్వారాగా గానీ హాజరు అయి తమ ఆక్షేపణలు తెలుపు కోవలయును. లేనిచో సదరు గ్రంధములు పరోక్షమున తీర్మానించబడును.
ఇట్లు
శ్రీ Y. శ్రీనివాస రావు
ప్రదేశం : నిడదవోలు, పిటీషనరు (వాది) తరపు అడ్వకేట్,
తేది : 23.06.2025 నిడదవోలు. సెల్ : 98499 80905

దస్తావేజులు పోయినవి
తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లి మండలం గౌరీపట్నం గ్రామానికి చెందిన రాయుడు సూర్యనారాయణ కు గల ఆర్ ఎస్ నెం **327/ 1** లో 193.75 చదరపు గజాలకు చెందిన ఒరిజినల్ దస్తావేజు నెం **4147/2015** డాక్యుమెంట్ ది **01-7 -2025** తేదీన జిరాక్స్ తీసుకోను నిమిత్తం గౌరీపట్నం నుండి దేవరపల్లి వస్తుండగా దారి మార్గ మధ్యలో పడిపోయినవి.దొరికినవారు ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు
రాయుడు సూర్యనారాయణ
గౌరీపట్నం, దేవరపల్లి మండలం
తూర్పుగోదావరి జిల్లా
సెల్ :9959737114

పాస్‌పోర్ట్ పడిపోయినది
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం కె.ఏనుగుపల్లి గ్రామానికి చెందిన సానబోయిన మంగాయమ్మ భర్త: వెంకట నర్సయ్య పాస్‌పోర్ట్ పడిపోయినది. పాస్ పోర్ట్ నెం. **p2276633** ది. **4-07-2025** వ తేదీన కె. ఏనుగుపల్లి నుండి పి.గన్నవరం జిరాక్స్ తీయించుటకు వెళుతుండగా మార్గమధ్యంలో పడిపోయినది.దొరికిన వారు ఈ క్రింద అడ్రస్ కు అందజేయగలరు.
సానబోయిన మంగాయమ్మ
భర్త: వెంకట నర్సయ్య
కె.ఏనుగుపల్లి గ్రామం, పి.గన్నవరం మండలం
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్ : 9705216067

In the Court of the VII Additional Junior Civil Judge at Kakinada
O.S. No. 1146/2024
Between:
Naraharisetti Lakshmi Narayana Sai Swaroop ...Plaintiff
AND
Pulla Srilakshmi ...Defendant
To:
Pulla Srilakshmi, W/o. Ramu, House Wife, R/o. D.No. 4-87, Panchayat Back side, Sarpavaram, Kakinada, Kakinada Rural Mandal, Kakinada Dist.,
వాదికి రావలసిన బాకీ నిమిత్తం పై దావా దాఖలు చేసి వున్నారు. సదరు దావాలో మీ హాజరు నిమిత్తం **ది. 30-7-2025వ తేదీకి వాయిదా అయి వున్నది.** మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల పై కోర్టు వారి ఎదుట **ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరు అయి మీరు తెలుపుకోవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
చక్కా ఎన్.వి.ఎస్.శ్రీనివాస్
అడ్వకేట్, కాకినాడ
సెల్: 9848293766

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు
E.P.No.4/2023 in OS.No.704/2015
Between:-
జుజ్జరపు శ్రీహరి మరియు వగయిరాలు ...డిక్రిహోల్డర్
మరియు
రాయవరపు వీర వెంకటేశ్వరరావు ...జడ్జిమెంటు డెబ్టర్
జడ్జిమెంటు డెబ్టర్:-
రాయవరపు వీర వెంకటేశ్వరరావు, తండ్రి రామసుందరరావు, వయస్సు 76సం॥లు, ప్రోపర్టి ఓనర్, వ్యాపారము, డోర్‌నెం.7-1A-16, రమణయ్యపేట, కాకినాడ.
పై నెంబరు ఎగ్జిక్యూషన్ పిటీషన్‌లో, JDR కు Or 21,Rule 66 నోటీసులు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తము **ది.05-08-2025** సం॥ తేదీన ఉదయం **గం.10.30ని॥లకు** మీరు స్వయంగాగాని మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియజేసు కొనవలెను. లేని ఎడల పై పిటీషను మీ పరోక్షమున తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియ జేయడమైనది.
R.T.CHOWDARY
డిక్రి హోల్డర్ తరుపున అడ్వకేట్
సెల్.9440702610

IN THE COURT OF THE HON'BLE VI ADDL. DISTRICT JUDGE :: KAKINADA
G.O.P. No. 51 / 2025
(In the matter of Sale of Minor's Property by Guardian)
Between:
Chellam Srilatha, W/o Late Ravi Kumar, Housewife, aged 35 years, Quarter No.HC/42, 3rd APSP, Ramanayyapeta, Kakinada, Kakinada District. ...Petitioner
and
Nil ...Resondent
పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్ గారి కుమారులు అయిన **Chellam Viswanath Raj** మరియు **Chellam Santha Hruday** మైనర్లు అయినందున పిటిషనర్ **Chellam Srilatha** గారు గార్డియన్ అయి ఉండి, సదరు మైనర్లు యొక్క చదువు మరియు ఇతర ఖర్చుల నిమిత్తం ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిలో అనిర్దిష్టమైన వాటాను అమ్ముట కొరకు పై కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. కావున ఈ క్రింది తెల్పిన ఆస్తి విక్రయం గురించి ఎవరికైనా, ఏ విధమైన ఆక్షేపణలు లేదా అభ్యంతరములు ఉన్న యెడల ది.**04-08-2025** తేదీకి పైన తెల్పిన కోర్టులో ఉదయం **10.30** ని॥లకు హాజరయి ఆక్షేపణలు తెలియజేయవలెను.
SCHEDULE: East Godavari District, Kakinada Rural Mandal, Kakinada Registry, Vakalapudi Gram Panchayat, Vakalapudi Village, S.No.47/1A, 47/1B and 47/3 an extent of Ac.42-00 cents in L.P.No.44/84, resolution No.52/44, Plot No.6 an extent of 382 Sq. yards in which an extent of 129.66 Sq. Yards or 158.41 Sq. Meters of vacant site in two items bounded by:
Item No.1: 112.66 Sq. yards of vacant site:
East: 26.0 feet or 7.92 Mts - Item No.2 Joint passage way, **West:** 26.0 feet or 7.92 Mts - Site in Plot No.5, **South:** 39.0 feet or 11.88 Mts - 33 feet width Road, **North:** 39.0 feet or 11.88 Mts - Site belongs to Sade Rama Krishna in this number. Within the above boundaries an extent of 112.66 Sq. yards of vacant site with all easementary rights.
Item No.2: 51 Sq. yards of Joint Passage way:
East: 76½ feet or 23.30 Mts - Site in Plot No.7, **West:** 76½ feet or 23.30 Mts - Item No.1 to some extent, Site belongs to Sade Rama Krishna to some extent, Site belongs to Akula Venkata Atchuta Rama Krishna, **South:** 6.0 feet or 1.82 Mts - 33 feet width Road, **North:** 6.0 feet or 1.82 Mts - Open to Sky.
Within the above boundaries an extent of 51 Sq. Yards Joint unspecified 1/3rd share an extent of 17 Sq. Yards or 14.21 Sq. Meters with all easementary rights, etc.
Within the above two items an extent of 129.66 Sq. Yards or 158.41 Sq. Meters of vacant site with all easementary rights etc.
K.V.S.V.LAKSHMAJI RAO (VENU)
Advocate, D.No.6-1-9/1, Dusarlapudivari Street,
KAKINADA, Cell: 9866211196

SUMMONS
(Substitute Service under order V Rule 20 CPC as per orders of the Hon'ble Court)
IN THE COURT OF THE III ADDITIONAL DISTRICT JUDGE : KAKINADA
I.A.809/2025 in O.S.55/2025
Between :
Kovvuri Madhan Mohan Reddy ..Petitioner/Plaintiff
And
Karri Veera Raghava Reddy and Others ...Respondents/Defendants
To,
Karri Chandra Sekhara Reddy, S/o. Karri Vani, Aged 45 years, Private Job, R/o. Door No. 59-19-11/3, Pastorpeta, Kakinada - 533002.
(Respondent No.7/Defendant No.7)
That as per the orders of the Hon'ble Court Notice is hereby published that you shall appear before the Hon'ble Court on **19-08-2025** either in Person or through your Advocate **at 10.30 A.M,** if you fail to appear the matter will be heard and decided by the Hon'ble Court as per Law. Hence this substitute service of suit summons published as per the orders of the Hon'ble Court Dated: 14-07-2025.
BATCHU RAJESH, Advocate
#25-6-37/A, Ganjamvari Street,
KAKINADA. Cell: 9848945055

ప్రకటన
మహారాజశ్రీ పిఠాపురం 12వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A.No.183/2022 In O.S.No.12/2017
చిడం శ్రీ రామమూర్తి ...పిటీషనరు
మరియు
చిడం లక్ష్మి వగైరాలు ...రెస్పాండెంట్లు
13వ రెస్పాండెంటు :
కోన మురళీకృష్ణ, S/o. (లేటు) అప్పారావు, ఎలక్ట్రీషియన్, డోర్ నెం.3-1-147, మార్కండ్రాజుపేట, తుని.
కోర్టు వారి ఆర్డరుపై తెలియచేయునది ఏమనగా, పై నెంబరు దావాలో ప్రతివాదిగా చేర్పించమని పిటీషను దాఖలు చేసినందున మీ హాజరు నిమిత్తమై నోటీసులు పంపుతుండగా మీరు అందుకోకుండా ఉన్నందున, ఇందుమూలంగా తెలియచేయునదేమనగా పై నెంబరు పిటీషను వాయిదా **ది. 21-07-2025న** ఉన్నందున, సదరు తేదీన పై కోర్టువారి ఎదుట మీరు **ఉదయం గం. 10-30 ని॥లకు** స్వయంగా కాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని గ్రహించగలరు.
కొత్త మాణిక్యాలరావు, న్యాయవాది
అన్నపూర్ణ థియేటర్ వెనుక,
కుంతి మాధవనగర్, పిఠాపురం
పిఠాపురం.
ది.16-07-2025 సెల్: 94403 41790

Or.5R.1&5CPC
దావా సమను మరియు నోటీసు
మహారాజశ్రీ ముమ్మిడివరం సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S.No.17/2022 మరియు I.A.54/2022 in O.S.17/2022
Between:-
ముత్తాబత్తుల లక్ష్మి ...వాది/పిటీషనర్
మరియు
పాము కృష్ణ కుమారి వగైరా ...ప్రతివాదులు/రెస్పాండెంట్లు
To:-
1వ ప్రతివాది/రెస్పాండెంట్: పాము కృష్ణ కుమారి, భర్త :పాము ప్రసాద్, డోర్ నెంబర్,1-501/1, రాయుడుపాలెం, కాకినాడ.
2వ ప్రతివాది/రెస్పాండెంట్: కాశి సుదర్శనమ్మ, భర్త:లేట్ రామ మూర్తి, గానుగు వీధి, దానవాయిపేట, రాజమహేంద్రవరం.
పై నెంబరు దావాలో మరియు పిటీషన్లో మీకు కోర్టు వారు ఎన్నిసార్లు దావా సమన్లు మరియు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. పై దావా మరియు పిటీషన్ మీ హాజరు నిమిత్తము ది.23-7-2025 కు వాయిదా వేసి యున్నారు. కావున మీరు సదరు తేదీన పై కోర్టు వారి ఎదుట ఉదయం గం॥10.30 ని॥లకు స్వయంగా కాని లాయరు గారి ద్వారా గాని హాజరై తమ అభ్యంతరములు తెలియచేసుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున దావా మరియు పిటీషన్ తీర్మానించబడునని ఇందు మూలముగా మీకు తెలియ చేయడమైనది.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
జి.వి.రామారావు
అడ్వకేట్
ముమ్మిడివరం ముమ్మిడివరం
తేది.17-07-2025 సెల్.9290286024